క్లుప్తంగా

రాజరాజేశ్వరీదేవికి ప్రత్యేక పూజలు



పూజలందుకుంటున్న రాజరాజేశ్వరీ దేవి

బొండపల్లి: మండలంలో దేవుపల్లి గ్రామంలోని రాజరాజేశ్వరిదేవి ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు దూసి శ్రీధర్‌శర్మ ఆధ్వర్యంలో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. భక్తులు మేళతాళాల మధ్య ఘటాలతో ఊరేగింపుగా ఆలయానికి చేరుకుని మొక్కులు చెల్లించారు.

గొల్లుపాలెంలో వారాల పండగ



అమ్మవార్లుకు మొక్కులు చెల్లించేందుకు బారులుతీరిన భక్తులు

బొండపల్లి: మండలంలోని గొల్లుపాలెం గ్రామంలో మంగళవారం వారాల పండగను ఘనంగా జరుపుకున్నారు. గ్రామస్తులు ఘటాలతో గ్రామ దేవతల ఆలయాలకు చేరుకుని మొక్కులు చెల్లించి పూజలు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలయాల వద్ద గ్రామ పెద్దలు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. వారాల పండగ సందర్భంగా గ్రామంలో సందడి నెలకొంది.

ఎస్టీ కమిషన్ చైర్మన్ పరామర్శ



రామలక్ష్మి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ డి.వి.జి.శంకరరావు, తదితరులు

శృంగవరపుకోట: మండలంలోని కిల్తంపాలెం పంచాయతీ భర్తాపురం గ్రామానికి చెందిన రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యురాలు కొర్రా రామలక్ష్మి తండ్రి కండిపల్లి అంగురయ్య అస్వస్థతతో ఆదివారం రాత్రి మృతి చెందారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ డీవీజీ శంకరరావు మంగళవారం భర్తాపురం గ్రామానికి వచ్చి రామలక్ష్మిని, ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట గ్రామసర్పంచ్ సుంకరి ఈశ్వరరావు, మాజీ ఎంపీపీ ఒంటి అప్పారావు, కె.జయవిష్ణు, రాంబాబు, అచ్చిబాబు, అప్పారావు తదితరులు ఉన్నారు.

కళ్లద్దాలు అందజేత



విద్యార్థులకు కళ్లాద్దాలు అందజేస్తున్న సర్పంచ్ కీర్తి

బొండపల్లి: ప్రతి ఒక్కరి ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని నెలివాడ సర్పంచ్ తాళ్లపూడి కీర్తి అన్నారు. వైఎస్సార్ కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని హైస్కూల్‌లో చదువుతున్న విద్యార్థులకు ఇటీవల కంటి పరీక్షలు నిర్వహించి పలువురికి కళ్లద్దాలు అవసరమని గుర్తించారు. వారికి మంగళవారం కళ్లద్దాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జగనన్న ప్రతీ ఇంటికి పెద్ద కొడుకులా ఉంటూ అందరి ఆరోగ్య పరిరక్షణ కోసం అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నారన్నారు.

గర్భిణులకు ఉచితంగా భోజనాలు



గర్భిణులకు భోజనాలు అందిస్తున్న పీహెచ్‌సీ సిబ్బంది

జామి: స్థానిక పీహెచ్‌సీకి ఆరోగ్య తనిఖీల కోసం వచ్చిన గర్భిణులకు విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఎల్.ఆదిత్య మంగళవారం ఉచితంగా భోజనాలు అందజేశారు. తన తండ్రి జ్ఞాపకార్థం సుమారు 130 మందికి భోజనాలు అందించినట్లు చెప్పారు. పీహెచ్‌సీ వైద్యాధికారి వనజ, సిబ్బంది కార్యక్రమంలో పాల్గొని సేవలందించారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు



ప్రైవేటు స్కూల్ యాజమాన్యంతో సమావేశమైన ఎంఈఓలు

శృంగవరపుకోట: విద్యాశాఖ నిబంధనలు ఉల్లంఘించే పాఠశాలలపై చర్యలు తప్పవని ఎంఈఓలు బి.నర్సింగరావు, పీజీ లక్ష్మి అన్నారు. స్థానిక ఎమ్మార్సీ భవనంలో మంగళవారం మండలంలోని ప్రైవేటు పాఠశాలల యాజమాన్యంతో సమావేశం నిర్వహించారు. అకడమిక్ క్యాలెండర్‌ను కచ్చితంగా అమలు చేయాలన్నారు. ఎఫ్ఏ–2 పరీక్షల మార్కులను వెంటనే ఆన్‌లైన్ చేసి, విద్యార్థుల ప్రగతి నివేదికలు అందచేయాలన్నారు. ఈ నెల 14 నుంచి 24 వరకు ప్రభుత్వం పాఠశాలలకు దసరా సెలవులు ప్రకటించిందని, సెలవుల్లో పాఠశాలలు తెరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

జగనన్న సురక్ష.. ప్రజలకు రక్ష

- గ్రామాల్లోనే సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు
- జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎంపీ బెల్లాన చంద్రశేఖర్



చీపురుపల్లి: కరకాంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో వృద్ధుడికి కళ్లద్దాలు పెడుతున్న జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు

ప్రతీ పేదవాడికి గ్రామస్థాయిలోనే మెరుగైన వైద్యసేవలు అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం 'జగనన్న ఆరోగ్య సురక్ష' కార్యక్రమాన్ని అమలు చేస్తోంది. ఇందులో భాగంగా ప్రతీ సచివాలయం పరిధిలో ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి స్పెషలిస్ట్ వైద్యులతో ఆరోగ్య సేవలందిస్తోంది. చీపురుపల్లి మండలం కరకాం గ్రామ సచివాలయం వద్ద మంగళవారం ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ ప్రారంభించారు. శిబిరంలో ఏర్పాట్లు, మందులు, పోషకాహార స్టాల్స్‌ను పరిశీలించారు. పలువురు రోగులకు మందులు, వృద్ధులకు కళ్లద్దాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడా లేని విధంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మన రాష్ట్రంలో గ్రామాల్లోనే సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించేలా సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. ప్రతీ ఒక్కరూ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జామి మండలం లొట్టపల్లి గ్రామంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, డీఎంహెచ్‌ఓ భాస్కరరావు సందర్శించారు. రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆరాతీశారు. మెరుగైన వైద్యం కోసం రోగులను ఆరోగ్యశ్రీ కింద రిఫర్ చేయాల్సి వచ్చినపుడు వారిని ఆరోగ్య మిత్రలకు అటాచ్ చేయాలని సూచించారు. అలాగే చీపురుపల్లి, ఎస్.కోట, గజపతినగరం నియోజకవర్గాల్లోని పలు సచివాలయాల పరిధిలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలను స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు సందర్శించి రోగులకు మందుల కిట్లు అందజేశారు.

– సాక్షి నెట్‌వర్క్



జామి: లొట్టపల్లిలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో అందిస్తున్న వైద్య సేవలను పరిశీలిస్తున్న కలెక్టర్ నాగలక్ష్మి



మెరకముడిదాం: బైరిపురంలో జరిగిన ఆరోగ్య సురక్ష శిబిరంలో మహిళకు మందుల కిట్లు అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకుడు బొత్స సందీప్, తదితరులు



మెంటాడ: గజపతినగరం మండలం కాళంరాజుపేటలో జగనన్న సురక్ష శిబిరాన్ని ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ తవుడు



గంట్యాడ: రేగుబిల్లిలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో మహిళకు మందులు అందజేస్తున్న జెడ్పీటీసీ నరసింహమూర్తి



కొత్తవలస: దేశుపాత్రునిపాలెంలో నిర్వహించిన ఆరోగ్య శిబిరం వద్ద ఓపీ నమోదు చేస్తున్న వైద్య సిబ్బంది



లక్కవరపుకోట: తలారి గ్రామంలో సురక్ష శిబిరం వద్ద ఏర్పాటు చేసిన పోషకాహార స్టాల్స్‌ను పరిశీలిస్తున్న వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు గుమ్మడి సత్యనారాయణ



చీపురుపల్లి: కరకాంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాల్‌ను పరిశీలిస్తున్న ఎంపీ బెల్లాన చంద్రశేఖర్



వేపాడ: దబ్బిరాజుపేటలో ఆరోగ్య సురక్ష శిబిరంలో అందిస్తున్న వైద్య సేవలను పరిశీలిస్తున్న ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు, జడ్పీటీసీ అప్పారావు, తదితరులు



దత్తిరాజేరు: పాచలవలసలో ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీపీ గేదెల సింహాద్రిఅప్పలనాయుడు



గుర్ల: కొండగండ్రేడులో ఆరోగ్య సురక్ష శిబిరంలో వైద్య సేవలందిస్తున్న డాక్టర్ షర్మిల



చీపురుపల్లి రూరల్(గరివిడి): మందిరవలసలో మహిళకు జగనన్న ఆరోగ్య సురక్ష హెల్త్ కిట్‌ను అందజేస్తున్న బొత్స సందీప్



శృంగవరపుకోట: మామిడిపల్లిలో ఆరోగ్య సురక్ష శిబిరం వద్ద ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాల్‌ను సందర్శించిన ఎంపీపీ సోమేశ్వరరావు, తదితరులు

దివ్యాంగులకు సేవ చేయడం అదృష్టం

- జూనియర్ సివిల్ జడ్జి డాక్టర్ ఎస్.విజయ్‌చంద్ర

కొత్తవలస: దివ్యాంగులకు సేవ చేయడం అదృష్టంగా భావించాలని, భారంగా భావించకూడదని జూనియర్ సివిల్ జడ్జి డాక్టర్ ఎస్.విజయ్‌చంద్ర అన్నారు. మండల కేంద్రంలోని ఆంజనేయపేట సమీపంలో ఉన్న చైతన్య బధిరుల మానసిక దివ్యాంగుల ఆశ్రమ పాఠశాలను మంగళవారం ఆయన సందర్శించారు. ప్రపంచ మానసిక ఆరోగ్య వారోత్సవాల్లో భాగంగా మండల లీగల్ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించిన న్యాయ అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు. ప్రతీ ఒక్కరు మానవతా దృక్పథంతో దివ్యాగ చిన్నారులను ఆదరించాలని, వారి ఉజ్వల భవిష్యత్‌కు భరోసా కల్పించాలన్నారు. దివ్యాంగులకు ప్రత్యేక చట్టాలు ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చైతన్య బధిరుల, మానసిక దివ్యాంగుల ఆశ్రమ పాఠశాలను నడుపుతున్న భోజింకి సన్యాసిరావును, సంస్థలో సేవలందిస్తున్న సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో న్యాయవాదులు సీహెచ్ రాజారావు, జి.ఎస్.నాయుడు, డి.శ్రీనివాసరావు, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

మానసిక రోగులకు వైద్య సేవలందేలా చూస్తాం.. : న్యాయమూర్తి విజయరామేశ్వరి

చీపురుపల్లి: మానసిక రోగులను చిన్న చూపు చూడకూడదని, వారి వివరాలను న్యాయస్థానం దృష్టికి తీసుకొస్తే వారికి చట్ట ప్రకారం వైద్య సహాయం కోసం సిఫార్సు చేయడం జరుగుతుందని న్యాయమూర్తి ఎం.విజయరామేశ్వరి అన్నారు. ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం స్థానిక కోర్టు హాలులో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోలీసులు, సోషల్ వర్కర్లు సామాజిక బాధ్యతగా తీసుకుని మానసిక అనారోగ్యంతో బాధపడుతున్న వారి వివరాలను న్యాయస్థానం దృష్టికి తీసుకురావాలని కోరారు. మానసిక రోగులకు వైద్యం అందించడంలో న్యాయస్థానం ప్రముఖ పాత్ర పోషిస్తుందన్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు ఆర్.నాగభూషణరావు, డి.రఘుపతినాయుడు, కె.సింహాచలం, కేవీఎం ప్రసాదరావు, ఆర్.సత్యనారాయణ, అనిల్, ఝాన్సీ, కె.నాగేశ్వరరావు, కె.త్రినాథరావు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.



న్యాయ అవగాహన సదస్సులో మాట్లాడుతున్న జడ్జి విజయ్‌చంద్ర



చీపురుపల్లి: అవగాహన కల్పిస్తున్న న్యాయమూర్తి విజయరామేశ్వరి

మానసిక ఆరోగ్యం ముఖ్యం

గజపతినగరం: శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యం కూడా ముఖ్యమని, చేసే పనిలో ఒత్తిడికి గురికాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని న్యాయవాది ఆదినారాయణ అన్నారు. గజపతినగరం ఏరియా ఆస్పత్రిలో మంగళవారం నిర్వహించిన ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా ఉపాధ్యాయులు ఆటపాటలతో బోధన అందించాలని, విద్యాతో పాటు క్రీడల్లో రాణించేలా ప్రోత్సహించాలని అన్నారు. ఒత్తిడిని అధిగమించేందుకు యోగా, ధ్యానం వంటివి సాధన చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ జగదీష్, న్యాయవాదులు పాట్నూరు శ్రీనివాసరావు, కొల్లూరు సాయిశేఖర్, ఆర్.సాయిసురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శపాలన జగనన్నతోనే సాధ్యం

- ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య



లబ్ధిదారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య

మెంటాడ(గజపతినగరం రూరల్): ఆదర్శపాలన సీఎం జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యపడుతుందని ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య అన్నారు. మండలంలోని మరుపల్లి సచివాలయం పరిధి తమ్మారాయుడుపేట గ్రామంలో మంగళవారం 'గడపగడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరుపట్ల ప్రజలంతా సంతోషం వ్యక్తం చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ప్రతిపక్షాలు ఎన్నికుట్రలు పన్నినా మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అవుతారన్నారు. పార్టీలకు అతీతంగా పథకాలను అందిస్తున్న జగనన్నను లబ్ధిదారులంతా ఆశీర్వదించాలని కోరారు. నియోజకవర్గ ప్రజలకు ఎప్పుడు ఏ అవసరం వచ్చినా తాను అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ బెల్లాన జ్ఞానదీపిక, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బూడి వెంకటరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు కరణం ఆదినారాయణ, స్థానిక నాయకులు గెద్ద దమయంతి, గృహసారధుల కన్వీనర్ సుబ్రహ్మణ్యం, సోషల్‌మీడియా మండల కన్వీనర్ తాతినాయుడు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అదనపు బస్సులు నడపాలి



చినబంటుపల్లి జంక్షన్ వద్ద నిరసన తెలియజేస్తున్న విద్యార్థులు

మెరకముడిదాం: కళాశాలకు వెళ్లే సమయంలో ఒకే ఆర్టీసీ బస్సును నడుపుతుండడంతో తామంతా ఇబ్బందులు పడుతున్నామని, రద్దీ ఎక్కువగా ఉండటంతో ఫుట్‌పాత్‌పై వేలాడుతూ ప్రయాణించాల్సి వస్తోందని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు మండలంలోని చినబంటుపల్లి, సింగవరం, చెల్లాపురం, చినరవ్వాం, పెదరవ్వాం తదతర గ్రామాలకు చెందిన వందలాది మంది విద్యార్థులు మంగళవారం ఉదయం మెరకముడిదాం నుంచి చీపురుపల్లి వెళ్లే ఆర్టీసీ బస్సును అడ్డుకొని నిరసన తెలిపారు. అదనపు బస్సు సర్వీసులు నడపాలని కోరుతూ గతంలో ఆర్టీసీ అధికారులకు స్పందనలో వినతిపత్రం అందించినా ఎలాంటి చర్యలు చేపట్టక పోవడంతో ఆందోళన చేపట్టినట్లు తెలిపారు. దీనిపై ఫోన్‌లైన్‌లో స్పందించిన ఆర్టీసీ విజయనగరం డిపోమేనేజర్ శ్రీనివాస్ స్పందిస్తూ మెరకముడిదాంకు అదనపు బస్సులు నడుపుతామని హామీ ఇవ్వడంతో విద్యార్థులు శాంతించారు.

విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

- ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ డీవీజీ శంకరరావు



విద్యార్థులతో మాట్లాడుతున్న శంకరరావు

గంట్యాడ: విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ డీవీజీ శంకరరావు అన్నారు. మండలంలోని తాటిపూడి గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలను మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న ఆహారం, తాగునీరు, కిచెన్, క్లాస్ రూమ్‌లను పరిశీలించారు. మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా లేదా అని నేరుగా విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పదోతరగతి విద్యార్థుల విద్యాప్రమాణాలపై అసంతృప్తి వ్యక్తం చేశారు. చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.

దళితవాడలను పంచాయతీలుగా మార్చాలి

మెరకముడిదాం: దళితవాడలను పంచాయతీలుగా చేయడం ద్వారా అవి అభివృద్ధి చెందుతాయని ఎయిమ్ సంస్థ జిల్లా అధ్యక్షుడు అడ్డూరి సీతబాబు అన్నారు. ఊటపల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఎయిమ్ సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దళితవాడలను పంచాయతీలుగా చేయడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. కార్యక్రమంలో ఎయిమ్ సంస్థ జిల్లా కన్వీనర్ కెల్ల భీమారావు, పలువురు సభ్యులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా...

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

గంట్యాడ: రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా విద్యుత్ స్తంభాల మార్పు కారణంగా మండలంలోని పలు ప్రాంతాలకు బుధవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని విద్యుత్‌శాఖ డీఈ బి.వి.రమణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కొఠారుబిల్లి, కొటారుబిల్లి జంక్షన్, పెణసాం, బుడతానపల్లి తదితర గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు సహకరించాలని కోరారు.

తాచుపాము హల్‌చల్

గుర్ల: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం తాచుపాము హల్‌చల్ చేసింది. ఎంపీడీఓ గది తలుపులు తెరుస్తుండగా పాము కనిపించడంతో కార్యాలయ సిబ్బంది భయభ్రాంతులకు గురయ్యారు. పాములు పట్టే వ్యక్తిని తీసుకుని వచ్చి దాన్ని పట్టుకుని దూరంగా ఉన్న చెరువు వద్ద విడిచి పెట్టారు.

సచివాలయం పేరు మార్చాలని వినతి

కొత్తవలస: మండలంలోని గనిశెట్టిపాలెం సచివాలయం పేరును గులివిందాడ సచివాలయంగా మార్పు చేయాలని గ్రామ సచివాలయాల అడిషనల్ డైరెక్టర్ లక్ష్మీషాను ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు కోరారు. ఈ మేరకు వెలగపూడిలోని ఆమె చాంబర్‌లో మంగళవారం ఆమెను కలిసి వినతిపత్రం అందజేశారు. గతంలో ఈ సచివాలయ పేరు తప్పుగా వచ్చిందని, దీన్ని సరిచేయాలని కోరారు. ఆయన వెంట రాజాం ఎమ్మెల్యే కంబాల జోగులు, తదితరులున్నారు.

మొక్కలు నాటుదాం..

వేపాడ: ప్రతి ఒక్కరూ తమ పుట్టినరోజు నాడు పది మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని జియో వ్యవస్థాపకుడు బి.రామకృష్ణ అన్నారు. ఉపాధ్యాయుడు వంకధార సన్యాసిరావు పుట్టినరోజును పురస్కరించుకుని ఓబలయ్యపాలెంలో ముత్యాలమ్మ ఆలయం వద్ద మంగళవారం 14 కొబ్బరి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పుట్టినరోజు, పెళ్లిరోజు, శుభకార్యాలయకు గుర్తుగా మొక్కలు నాటడం ద్వారా పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో వాసవీ క్లబ్ వనితా జిల్లా ప్రతినిధి వి.సుశీల, హృషికేష్, లాస్యశ్రీ, చంద్రశేఖర్, వీఆర్‌ఓ పి.శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నేడు అంబటివలసలో 'జగనన్న ఆరోగ్య సురక్ష'

బొండపల్లి: మండలంలోని అంబటివలస గ్రామంలో బుధవారం 'జగనన్న ఆరోగ్య సురక్ష' వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు ఎంపీపీ చల్లా చలంనాయుడు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సచివాలయం పరిధిలోని ప్రజలు వైద్య సేవలను వినియోగించుకోవాలని కోరారు.

13న బాస్కెట్‌బాల్ ఎంపిక పోటీలు

శృంగవరపుకోట: మండలంలో వెంకటరమణపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో ఈ నెల 13 నుంచి జిల్లా స్థాయి బాస్కెట్‌బాల్ ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు పాఠశాల హెచ్ఎం ఎస్.లక్ష్మి తెలిపారు. అండర్–14, 17 విభాగాల్లో పోటీలు ఉంటాయన్నారు. పోటీల్లో పాల్గొనే విద్యార్థులు, వ్యాయామ ఉపాధ్యాయులతో కలిసి 13వ తేదీ ఉదయం 9 గంటలకు క్రీడా దుస్తులతో మైదానంలో హాజరుకావాలని కోరారు. పోటీలకు హాజరయ్యే క్రీడాకారులు, వ్యాయామోపాధ్యాయులకు భోజన సదుపాయం ఉంటుందన్నారు.

మండల సమావేశం

లక్కవరపుకోట: గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ప్రస్తావించి పరిష్కరించుకునేందుకు మండల సర్వసభ్య సమావేశం మంచి వేదికని వైస్ ఎంపీపీ ఆవాల శ్యామల అన్నారు. మండల పరిషత్ భవనంలో ఎంపీడీఓ కె.రూపేష్ ఆధ్వర్యంలో మంగళవారం మండల పరిషత్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు శాఖల వారీగా ప్రగతి నివేదికలు వెల్లడించారు. అలాగే గత సమావేశంలో ప్రస్తావనకు వచ్చిన సమస్యల పరిష్కారం ఎంతవరకు వచ్చిందో వివరించారు.

ముమ్మరంగా వాహన తనిఖీలు

కొత్తవలస: మండలంలోని అరకు–విశాఖ రోడ్డులో మంగళవారం సాయంత్రం ఎస్సై వీరజనార్దన్ ఆధ్వర్యంలో పోలీసులు వాహన తనిఖీలు చేపట్టారు. అరకు, పాడేరు, ఎస్.కోట, దేవరాపల్లి, కీమమండ తదితర ప్రాంతాల నుంచి వస్తున్న ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాల రవాణాపై నిఘా పెట్టినట్లు ఎస్సై తెలిపారు. వాహనాలకు సంబంధించి ఆర్‌టీఓ అనుమతి పత్రాలు, లైసెన్స్, ఇన్సూరెన్స్ పత్రాలను పరిశీలించారు. సరైన పత్రాలు లేనివారిపై అపరాధ రుసుం విధించారు.

సమాచార హక్కు చట్టం అమలుతీరు పరిశీలన



ఎంపీడీఓ కె.రూపేష్‌కు వినతిపత్రం అందజేస్తున్న సూర్యారావు

లక్కవరపుకోట: మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలో సమాచార హక్కు చట్టం అమలుతీరును సమాచార హక్కు చట్టం జిల్లా కమిటీ మెంబర్ దొడ్డి సూర్యారావు మంగళవారం పరిశీలించారు. అనంతరం ఆదర్శ పాఠశాలలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు సమాచార చట్టంపై అవగాహన కల్పించారు. చట్టం వచ్చి 18 సంవత్సరాలు అవుతున్నా నేటికీ ప్రభుత్వ కార్యాలయాల్లో ఈ చట్టంలోని నిబంధనలు పాటించకపోవడం దురదృష్టకరమన్నారు. చట్టాలు పటిష్టంగా అమలయ్యేలా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. అనంతరం చట్టాన్ని సక్రమంగా అమలు చేయాలని కోరుతూ పలువురు అధికారులకు వినతిపత్రాలు అందజేశారు.

ఐక్యతతోనే హక్కుల సాధన

లక్కవరపుకోట: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందామని వైఎస్సార్‌సీపీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు పీరుబండి జైహింద్‌కుమార్ పిలుపునిచ్చారు. మండలంలోని కొట్యాడ గ్రామంలో దళిత నేత పేడ సూరిదేముడు అధ్యక్షతన మంగళవారం అంబేడ్కర్ యువజన సేవా సంఘం ఆవిర్భావ సభ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై జైహింద్‌కుమార్ మాట్లాడుతూ.. రాజ్యాంగంలో దళితలకు కల్పించిన హక్కులను కేంద్ర ప్రభుత్వం తుంగలో తొక్కుతోందని మండిపడ్డారు. హక్కులను కాపాడుకునేందుకు దళితులంతా ఏకమవ్వాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో దళిత నేతలు గంటాన అప్పారావు, ఆతవ ఉదయ్‌భాస్కర్, డాక్టర్ కంత వేణు, గిరిడి వెంకటరావు, బోని అప్పారావు, గొల్ల ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.